రంగారెడ్డి I వికారాబాద్ I మేడ్చల్
వార్త



# మేడ్చల్‌కు మంచినీళ్లేవి?

**రెండేళ్లుగా తప్పని ఇబ్బందులు వారంలో పరిష్కరించకపోతే జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తాం**

**ఖాళీ బిందెలు, కుండలతో పట్టణంలో మహిళలు నిరసన**



మేడ్చల్ సర్కిల్ కార్యాలయం ముందు స్థానిక మహిళలతో కలిసి నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ నేతలు

**మేడ్చల్, మార్చి 9. ప్రభాతవార్త :** మేడ్చల్‌లో నెలకొన్న తీవ్ర నీటి ఎద్దడిని నిరసిస్తూ మేడ్చల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో మహిళలు ఖాళీ బిందెలు, కుండలతో పట్ట ణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం మేడ్చల్ సర్కిల్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టి, నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ జీహెచ్ఎంసీ మేడ్చల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుధాంష్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం భాస్కర్ యాదవ్ మాట్లా డుతూ మేడ్చల్ పట్టణ పరిధిలోని ప్రజలు నీళ్ల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మార్చి నెలలోనే నీటి సమస్య తీవ్రంగా ఉందని ఆరోపించారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతీ ఇంటికి నీరు అందించారని అన్నాడు.

నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండేళ్లుగా ప్రజలు నీటి సమస్యతో కొట్టుమిట్టాడుతున్నారని, జీహెచ్ఎంసీలో కలిపి ప్రజలను కష్టాల్లో ముంచారని తెలిపాడు. వారం రోజుల్లో సమస్య తీర్చకపోతే జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేట మున్సిపల్ కౌన్సిలర్ నిషిత, నాయకులు మల్లికార్జున్ స్వామి, నవీన్‌రెడ్డి, విష్ణుచారీ, ఉమా నాగరాజు, గణేష్, సందీప్ గౌడ్, శంకర్, శైలేందర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే మల్లారెడ్డికి ప్రజల సమస్యలు పట్టవా? :**

మేడ్చల్ పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరి ష్కరించలేని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రజలను ఇబ్బం దుల పాలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపిం చారు. కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వ ర్యంలో మేడ్చల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ నీటి సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే ఎమ్మెల్యే మల్లారెడ్డి ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. సమస్యను పరిష్కరించకుండా మేడ్చల్ ప్రజల్ని అమాయకులని చేసి తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేగా ఉన్న మీరు నీటి సమస్యను పరిష్కరించకుండా ఓట్ల రాజకీయం చేస్తూ నిరసనలు చేయించడం, ప్రజల్ని రోడ్ల మీదకి తీసుకొని రావడం తగదని అన్నారు. మీకు చిత్తశుద్ధి ఉంటే నీ విద్యా సంస్థలకు నీరు ఎలా తీసుకుపోతున్నావో అలాగే మేడ్చల్ ప్రజలకు నీటిని ఇప్పించాలని అందుకు ఏమైనా డబ్బులు అవసరమైతే మేము ఇస్తామని తెలిపారు.



సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

## మోమిన్‌పేట్‌లో మైనర్‌పై లైంగిక దాడి

**మోమిన్‌పేట్, మార్చి 9, ప్రభాతవార్త:** మోమిన్‌పేట్ మండల కేంద్రంలో ఓ మైనర్ బాలికపై హత్యాచారం జరిగిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మోమిన్‌పేట్‌లో నివసించే ఓ మైనర్ బాలిక (7వ తరగతి విద్యార్థిని) గత సంవత్సరం దీపావళి సెలవుల సమయంలో వసతి గృహం నుండి ఇంటికి వెళ్లి అక్కడే ఉండిపోయింది. ఇటీవల ఆమె అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షలు నిర్వహించి బాలిక గర్భవతి అయినట్లు తెలిపారు. కుటుంబ సభ్యులను విచారణ చేయగా వారి నివాసానికి సమీపంలో అద్దె ఇంట్లో నివసిస్తున్న వ్యక్తి మైనర్ బాలికను మోసం చేసి ఆమెపై అనుచితంగా ప్రవర్తించినట్లు తెలిసింది. సమాచారం ఆధారంగా మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ వెంకట్ తెలిపారు. దర్యాప్తులో భాగంగా నిందితుడు ఉద్దాల మాణిక్యం 25 సంవత్సరాలు సైదలిపూర్ గ్రామానికి చెందిన వ్యక్తి అని గుర్తించామన్నారు. సీఐ వెంకట్ సిబ్బందితో నిందితుడిని అరెస్ట్ చేసి సోమవారం సాయంత్రం రిమాండ్‌కు పంపించారు. ఈ కేసుకు సంబంధించి మరింత దర్యాప్తు ముమ్మరం చేస్తున్నట్లు సీఐ వెంకట్ తెలిపారు.

# అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోనూ పక్కాగా ప్రజా పాలన



బస్తీ దవాఖానా తనిఖీ చేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

**శాఖల వారీ పనులపై ప్రణాళికలు రూపొందించాలి**
**కలెక్టర్ నారాయణ రెడ్డి ఆదేశం**

**రంగారెడ్డి అర్బన్, మార్చి 9, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని సూచించారు. సోమవారం శంషాబాద్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణా ళిక కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమ్యూనిటీ హాల్‌తో పాటు బస్తీ దవాఖానను సందర్శించి అక్కడ అమలవుతున్న పనులను పరిశీలించారు. బస్తీ దవాఖానలో అందిస్తున్న వైద్య సేవలు, మందుల లభ్యత, నిర్వహిస్తున్న రక్త పరీక్షలు తదితర వివరాలను డాక్టర్లు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అలాగే దవాఖానకు వచ్చిన ప్రజలతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు.

పరీక్షల వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసే విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీ వరకు జిల్లాలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని గ్రామ, మండల, నియో జకవర్గ, జిల్లా స్థాయిలలో 99 రోజుల పాటు పకడ్బందీగా అమలు చేయాలని తెలి పారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను పూర్తిగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

ప్రతి శాఖ తమ పరిధిలోని పను లకు సంబంధించి ప్రణాళికలు రూపొం దించి దశల వారీగా పూర్తి చేయాలని తెలి పారు. జిల్లాలోని ప్రతి కార్యాలయంలో ప్రజా పాలన పనులు పక్కాగా అమలు కావాలని, అవసరమైన చోట మరమ్మతులు, పెయింటింగ్ పనులు పూర్తి చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. రోజువారీగా సేకరించిన తడి, పొడి చెత్తను వేరు చేసి సేకరణ కేంద్రాలకు తరలించాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకొని దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ జోనల్ కమిషనర్ చంద్రకళ, రాజేంద్రనగర్ ఆర్డీఓ వెంకట్‌రెడ్డి, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లలితా దేవి, అధికారులు పాల్గొన్నారు.

## అర్జీలను పెండింగ్‌లో ఉంచకండి

**ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం కావాలి: అదనపు కలెక్టర్ చంద్రరెడ్డి ఆదేశం**



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్

**రంగారెడ్డి అర్బన్, మార్చి9, ప్రభాతవార్త:** ప్రజల నుండి వచ్చే అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.చంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. జిల్లా అదనపు కలెక్టర్ కె. చంద్రారెడ్డి జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలిసి ప్రజల వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రజావాణి కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజలు సమర్పించే అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిరంతరం పరిశీలిస్తూ పరిష్కరించాలని సూచించారు. రెవెన్యూ శాఖకు 19, ఇతర శాఖలకు 80 దరఖాస్తులు అందగా మొత్తం 99 ఫిర్యాదులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం

**పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్**



వైద్య శిబిరంలో పాల్గొన్న పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్

**కొత్తూర్, మార్చి 9, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కొత్తూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం మెగా స్పెషలిస్ట్ వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష ్యంతో స్పెషలిస్ట్ మెగా హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేస్తోందన్నారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ఆరుగురు స్పెషలిస్ట్ వైద్యులు గ్రామ ప్రజలకు సుమారు 60 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గర్భిణీలు, చిన్న పిల్లలు, దంత సమస్యలు, కంటి సమస్యలు, సాధారణ వ్యాధులు, మోకాళ్లు-కీళ్ల నొప్పులు, బీపీ, షుగర్ వంటి వ్యాధులకు ప్రత్యేకంగా పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ పరీక్షలు చేయించుకుంటే ఒక్కొక్కరికి రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు ఖర్చవుతుందని, అయితే ప్రభుత్వం పేదల కోసం ఈ సేవలను పూర్తిగా ఉచితంగా అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో సీడీ తాండ సర్పంచ్ గబ్రు నాయక్, పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్, కొత్తూర్ మున్సిపల్ కమిషనర్ బాలాజీ, ఎంపీడీవో అరుంధతి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ రాజేష్ బాబు, హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగేష్, ఎంఎల్‌హెచ్‌పీలు సరిత, ఝాన్సీ, ఉదయ్ కిరణ్, రామ్ నాయక్, డాక్టర్ నాగమణి, హెల్త్ సూపర్వైజర్ అనసూయ, ఫార్మసిస్ట్ శ్రీనివాస్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ శివశంకర్, సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించండి

**కార్యదర్శులకు అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశం**



పల్లె ప్రకృతి వనంలో అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**యాచారం, మార్చి 9, ప్రభాతవార్త:** పరిసరాల పరిశుభ్రతపై నిర్లక్ష్యం చేయరాదని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం యాచారం మండల కేంద్రంలోని తడి పొడి చెత్త, పల్లె ప్రకృతి వనం, నర్సరీ కేంద్రాలను పరిశీలించారు. ఎంపీ డీవో రాధా రాణి, ఇన్చార్జి ఎంపీవో తిరుపతయ్య, సర్పంచ్ మస్కు అనిత శరణంలతో కలిసి గ్రామం లో పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. నర్సరీలలో పెంచే మొక్కలు ప్రజలకు అవసరమయ్యేలా ఉండాలని సూచన చేశారు. అభివృద్ధి పనులన్నీ వేగవంతం చేయాలని నిర్లక్ష్యం చేయరాదన్నారు. గ్రామ సెక్రెటరీ సమయపాలన పాటించి విధుల్లో బాధ్యతగా నడుచుకోవాలి అన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు శిక్షణ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సర్పంచి వార్డుసభ్యుల బాధ్యతలు విధులపై పూర్తిస్థాయిలో సమాచారం ఉండాలని వారికి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

### షాద్‌నగర్‌లో 5కే రన్



**షాద్‌నగర్, మార్చి 9, ప్రభాతవార్త :** మున్సిపాలిటీ ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుండి పట్టణ ముఖ్య కుడలి వరకు 5కె రన్ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యమ్రాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించగా.. మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్

## అత్యాధునికంగా 100 పడకల ఆసుపత్రి



రూ.5.31 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శంకర్

**షాద్‌నగర్, మార్చి 9, ప్రభాతవార్త :** షాద్ నగర్ వంద పడకల ఆసుపత్రిని అత్యధిక సదుపాయాలతో, పూర్తిస్థాయి వసతులతో నిర్మాణం చేపట్టబోతున్నామని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించారు. లింగారెడ్డిగూడెం శివారులోని అలీసాబ్ గూడ వద్ద నిర్మిస్తున్న నూతన ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాల కల్పన కోసం అదనంగా రూ.5.31 కోట్లు ప్రభుత్వం ఇటీవలే మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. దీనికి సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు సోమవారం ఎమ్మెల్యే శంకర్ స్థానిక సర్పంచ్ వంశీ రాజు, ఉప సర్పంచ్ అశోక్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఈమెల శంకర్ మాట్లాడుతూ మంజూరైన నిధుల ద్వారా ఆసుపత్రిలో ప్రహరీ నిర్మాణం, సీసీ రోడ్ల ఏర్పాటు, మెడికల్ ల్యాండ్రీ, మోడ్రన్ కిచెన్ షెడ్, పార్కింగ్ షెడ్, మార్చురీ భవనం, బయో వేస్టేజ్ నిర్వహణ లను చేపడుతామని వివరించారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి అత్యాధునిక వైద్యం ఇక్కడ అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే నిర్మాణం పనులు పూర్తి చేసి ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి కార్య నిర్వహణ అధికారి డాక్టర్ విష్ణు వర్ధన్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర రెడ్డి, లింగారెడ్డి గూడా గ్రామ సర్పంచ్ ఎంసి ప్రవీణ్ కుమార్, ఉప సర్పంచ్ ఎర్రోళ్ల అశోక్, గ్రామస్తులు కందూరి అంజయ్య గౌడ్, రంగంపల్లి రమేష్ గౌడ్, వార్డు సభ్యుడు మల్లేష్ యాదవ్, వీరేష్ గౌడ్, నరేందర్ రెడ్డి, మంగలి రమేష్, అరుణ్ కుమార్, మహమ్మద్, గంటల శంకరయ్య, పక్కనే నరేష్, గోద జంగయ్య, ఖదీర్, విగ్నేష్, బాలరాజు గౌడ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తాండూరును ఆదర్శంగా తీర్చిదిద్దుకుందాం

**తొలి కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

**తాండూరు, మార్చి 9, ప్రభాతవార్త :** పార్టీలకు అతీతంగా పట్టణ అభివృద్ధికి కృషి చేస్తాని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం తాండూరు మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజ ఆధ్వర్యంలో నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. మొత్తం 13 అంశాలతో కౌన్సిల్ సమావేశం ప్రారంభించగా.. ఎమ్మెల్యే సమక్షంలో అన్ని అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పట్టణంలోని వార్డులలో సమస్యలపై కౌన్సిలర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. మరోవైపు ఎజెండాలోని రెండు అంశాలపై ప్రతిపక్ష బీఆర్ఎస్ డిసెంట్ నోట్ అందజేసింది. అనంతరం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు పార్టీలకు అతీతంగా పట్టణ అభివృద్ధికి సహకరించాలని కోరారు. తాను అన్ని వార్డులకూ సంపూర్ణ సహాకారం అందిస్తానని తెలిపారు. పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుకుందామని సూచించారు. అధికారులు కౌన్సిలర్లకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరిం చాలని తెలిపారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మహిళా కౌన్సిలర్లు, ఆర్పీలు, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ మహిళా సిబ్బందికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్దుల్ రజాక్, కమిషనర్ మధుసూధన్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

## వికలాంగులు ఆర్థికంగా ఎదగాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 9, ప్రభాతవార్త :** దివ్యాంగులు జీవితంలో ఆర్థికంగా ఎదగాలని, మీకు పూర్తి సహకారం ఉంటుందని, మార్గ నిర్దేశాలను అందించనున్నట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లాలోని అల్వాల్‌లోని సఖీ సెంటర్‌లో జిల్లా మహిళా శిశు, వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రైసైకిళ్లు 56, వీల్‌చైర్‌లు 14, ట్రైస్కూటీలను కూడ జిల్లా కలెక్టర్ మనుచౌదరి పంపిణీ చేశారు. దీనిలో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ శ్యాంప్రకాశ్, తహసీల్దార్ రాములు, డిడబ్ల్యుఓ శారదలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు ఆర్థికంగా ఎదగటానికి అవసరమైన మార్గనిర్దేశాలు, సహాయ సహకారాలను అందించేందుకు ముందుంటామని అన్నారు. దివ్యాంగులకు శారీరకంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ మానసికంగా ధైర్యంగా ఉంటూ తమ లక్ష్యాన్ని సాధించే దిశగా ముందుకు వెళ్లాలని తమ పూర్తి సహకారం ఉంటుందన్నారు. దివ్యాంగులు మానసికంగా ధైర్యంగా ఉంటే అవకలనం అడ్డంకి కాదని, అన్ని రంగాలలో రాణించాలని ఆయన సూచించారు. ఈ రోజు ఈ పరిస్థితిలో ఉన్నామని,



ట్రైసైకిళ్లను పంపిణీ చేసిన కలెక్టర్

రేపటికి దీనికంటే మెరుగుగా ఉండాలనే ఆలోచనలు మీలో ఉంటే మీ ఆలోచనలకు కార్యరూపం అందించేందుకు మీ వెంట ఉంటామన్నారు. మీరు ఆర్థికంగా ఎదగటానికి అనేక ఆలోచనలు ఉంటాయని, స్వంతంగా బిజినెస్, స్టార్టప్, ఒక దుఖాణం పెట్టుకోవటానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా మీ పిల్లలు ఎక్కడైనా చదువుతూ కెరీర్ కౌన్సిలింగ్, కోర్సెస్ నేర్చుకోవటానికి స్కిల్ డవలప్‌మెంట్ వంటి వాటిని ఇంప్రూవ్ చేసి వివిధ రంగాలలో రాణించటానికి కావలసిన సామర్థ్యాన్ని పెంపొందించటానికి తప్పకుండ సహకరిస్తామన్నారు.

మీ పిల్లలను చదివించటంలో వారికి కెరీర్ నిర్మాణంలో కూడ కావలసిన మార్గనిర్దేశాన్ని అందించటమే కాకుండ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఆర్థిక సహాయం కూడ అందిస్తామన్నారు. వీల్‌చైర్‌లు, ట్రైసైకిళ్లు అందని వారికి తదుపరి అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వీల్ చైర్ సైకిళ్లు పంపిణీ చేశారు. ఆ తరువాత కలెక్టర్ సఖి సెంటర్ గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.



## హౌసింగ్ శాఖ సమస్యలే అత్యధికం!

**ప్రజావాణిలో 33 దరఖాస్తులు**
**బాధితుల నమ్మకాన్ని నిలబెట్టండి**
**అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 9, ప్రభాతవార్త :** ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను వెంటనే పరిశీలించి ఎలాంటి జాప్యం లేకుండ వాటిని పరిష్కరించాలని అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు విచ్చేసి తమ దరఖాస్తులను, ఫిర్యాదులను, అందజేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి 99 ఆర్జీలు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులలో హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌కు అధికంగా 33 ఉన్నట్లు తెలిపారు. వ్యయ ప్రయాసాలకు ఓర్చి వారి సమస్యలను పరిష్కరిస్తామన్న నమ్మకంతో ప్రజావాణిలో అధికారులకు దరఖాస్తులు ఇస్తారని వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన అవసరం బాధ్యత అధికారులపై ఉందన్నారు. అదే విధంగా తిరస్కరించే వాటికి గల కారణాలు కూడ ఆర్జీదారులకు తెలియజేయాలని అన్నారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలు ఆన్‌లైన్‌లో వెంటనే నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు జిల్లా సంబంధిత వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**మేడ్చల్, మార్చి 9. ప్రభాతవార్త :** యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. మేడ్చల్ పట్టణంలో మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడ్చల్ వారియర్స్ క్రికెట్ ట్రోఫీ పోటీలను సోమవారం వజ్రేష్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు ఇటువంటి క్రికెట్ టోర్నమెంట్లు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. మన ప్రాంతంలోని యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో ఈ కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

## మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు



కలెక్టర్ సతీమణి డాక్టర్ రాధను సన్మానించిన దృశ్యం



సంబురాల్లో పాల్గొన్న జిల్లా మహిళా అధికారులు మహిళా ఉద్యోగులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 9, ప్రభాతవార్త :** బాలికలను అందరు చదివించాలని, మంచి సమాజం ఏర్పడుతుందని, మహిళల్లో మరింత ఉత్సాహాన్ని నింపేందుకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకోవటం అభినందనీయమని మేడ్చల్ కలెక్టర్ సతీమణి డాక్టర్ రాధ పేర్కొన్నారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోఅంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టిజిఓఎ) వారు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా అధికారులకు, మహిళా సిబ్బందికి ఆటల పోటీలు నిర్వహించారు. జిల్లా ఇన్చార్జి డిఆర్ఓ చంద్రావతి తదితరులతో కలిసి చెస్, క్యారం, లెమన్ స్పూన్, స్పీడ్ వాకింగ్, రన్నింగ్, టగ్ఆఫ్‌వార్, మ్యూజికల్ చైర్ ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు.డాక్టర్ రాధను సన్మానించారు. ఆ తరువాత మహిళా వ్యవస్థాపకులకు, మహిళా గ్రూపులకు ముఖ్య అతిథిల చేతుల మీదుగా సన్మానించారు.



కోట్‌పల్లి మండల కేంద్రంలో టిఎస్‌యుటిఎఫ్ అద్వర్యంలో కెజిబివి పాఠశాల ఉపాధ్యాయుల నల్లబ్యాడ్జిలతో నిరసన

# సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

**టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షులు రాంచంద్రయ్య**

**కోట్‌పల్లి, మార్చి 9, ప్రభాతవార్త;** సమానపనికి సమానవేతనం తక్షణమే ఇవ్వాలని టిఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షులు రాంచంద్రయ్య అన్నారు. సోమవారంనాడు వికారాబాద్‌జిల్లా కోట్‌పల్లి మండల కేంద్రంలో టిఎస్‌యుటిఎఫ్ మండల శాఖ అధ్వర్యంలో కెజిబివి పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని నల్లబ్యాడ్జిలతో కెజిబివి పాఠశాల ముందు మధ్యాహ్నం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ. టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు. కెజిబివి యుఆర్ఎస్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని వీరికి కనీస వేతనాలు కూడా అమలు చేయడం లేదని వారు తీవ్రమైన శ్రమదోపిడికి గురౌతున్నారన్నారు. దీనిపై సమానపనికి సమాన వేతనం ఇవ్వాలన్న సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కెజిబివి యుఆర్ఎస్, ఉద్యోగులందరికి వారు పని చేస్తున్న పోస్టు కనీస వేతనం (బేసిక్ పే) చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా పిఆర్సి సిఫార్సు చేసిన విధంగా రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా కెజిబివి ,యుఆర్ఎస్ మరియు సమగ్రశిక్షా ఉద్యోగులందరికి సిఎల్స్ అనే పరిమితిని ఎత్తి వేయాలని మరియు రెగ్యులర్ ఉపాధ్యాయులకు వర్తించే అన్ని రకాల సెలవులను వర్తింప చేయాలని ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు ఇచ్చి నగదు రహిత వైద్యం అందించాలని హస్టల్ నిర్వహణ కోసం కేర్ టేకర్లును నియమించాలని సిఆర్టీలకు, పిజీసీఆర్టీలకు నైట్ డ్యూటీల నుండి మినహాయింపు ఇవ్వాలని పెండింగ్‌లో ఉన్న వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎ,గోపాల్, మండల ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, మండల గౌరవ అధ్యక్షులు ప్రభాకర్, ఉపాధ్యక్షులు నర్సిములు, కేజీబీవీ ఉపాధ్యాయులు ఎస్ఓ పల్లవి, ప్రియాంక, మాధురి, ఫాతిమా, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**-నల్ల బ్యాడ్జీలతో టిఎస్‌యుటిఎఫ్ నాయకులు నిరసన**

**దౌల్తాబాద్, మార్చి9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (టిఎస యుటిఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, సోమవారంరోజు దౌల్తాబాద్ మండల కేంద్రంతో పాటు స్థానిక కెజిబివి పాఠశాలలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. విద్యాశాఖలో కీలకపాత్ర పోషిస్తున్న ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిఎస్‌యుటిఎఫ్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో విద్యా వ్యవస్థ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తున్న సమగ్రశిక్షా, కేజిబివి ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాదని అన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటం చేస్తామన్నారు. విద్యాశాఖలో అన్ని స్థాయిల్లో పనిచేస్తున్న సిబ్బందికి సమానపనికి సమానవేతనం అందేలా చూడాలని వారు డిమాండ్ చేశారు.

## కోట్‌పల్లి ఎంపిడిఓగా సురేందర్‌రెడ్డి బాధ్యతలు

**కోట్‌పల్లి, మార్చి 9, ప్రభాతవార్త;** వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నాడు ఎంపిడిఓ గా సురేందర్‌రెడ్డి బాధ్యతలు స్వీక రించారు. ఇక్కడ పని చేస్తున్న గ్రూపు 1, కేడర్ నియమితులైన ఎంపిడిఓ హేమంత్ ఆరువారాల పాటు శిక్షణ నిమిత్తం వెళ్ళినందున ఇక్కడ పని చేస్తున్న ఎంపిఓగా ఉన్న సురేందర్‌రెడ్డిని ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించారు.



బాధ్యతలు స్వీకరించిన సురేందర్‌రెడ్డి

## తెలుగు రాష్ట్రాల సిఎంలు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలి

**తిరుపతికి పాదయాత్ర చేపట్టిన చౌదరిగూడ వాసులు**

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 9, ప్రభాత వార్త:** పోచారం డివిజన్ చౌదరిగూడకు చెందిన ఇద్దరు వ్యక్తులు వెంకటాపూర్ తాళ్లకుంట శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి దేవాలయం నుండి కాలినడకన తిరుపతి దేవస్థానానికి సోమవారం బయలుదేరారు. చౌదరిగూడకు చెందిన బండ రవిపాల్‌రెడ్డి, శశిధర్ రెడ్డిలు వెంకటాపూర్‌లోని దేవాలయం నుండి ఉదయం 6 గంటల 59 నిముషాలకు తిరుపతికి మహా పాదయాత్ర చేపట్టారు. దాదాపు 600 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఎపి, తెలంగాణ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పోటీపడి నిరుద్యోగులను ఆదుకోవడానికి ఉద్యోగావకాశాలు కల్పించడానికి ఉద్యోగాల నోటిఫికేషన్లు ఇవ్వాలని, ఆయా రాష్ట్రాల అప్పుల భారాన్ని తగ్గించాలని కోరుకుంటూ ఈ పాదయాత్ర చేపట్టినట్లు వారు తెలిపారు. పాదయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పి. దామోదర్‌రెడ్డి, పాదయాత్రదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కెజిబివి, యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**టిఎస్‌యూటిఎఫ్ మండల అధ్యక్షులు రమేష్**

**కుల్కచర్ల, మార్చి 9, ప్రభాతవార్త:** కెజిబివి, యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టిఎస్‌యూటిఎఫ్ మండల అధ్యక్షులు రమేష్ అన్నారు. రాష్ట్ర టిఎస్‌యుటిఎఫ్ పిలుపు మేరకు సోమవారం మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం ముందు తమ సమస్యలను పరిష్కరించాలని నల్ల బ్యాడ్జిలతో నిరసన చేపట్టారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ.. ప్రభుత్వం కెజిబివి, యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులను గుర్తించి పనికి తగ్గ వేతనం, సమ్మెకాలంలో నిలిపిన వేతనం, హెల్త్ కార్డుల ముంజూరు, ఇచ్చిన హమీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.



## కెజిబివిల సమస్యలు తీర్చకుంటే అసెంబ్లీ ముట్టడిస్తాం

**ఇబ్రహీంపట్నం, మార్చి 9, ప్రభాతవార్త :** కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, సమగ్ర శిక్ష, యూఆర్ఎస్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు నర్సింహా, జహీర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ఇబ్రహీంపట్నం కేజీబీవీ పాఠశాల వద్ద ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 495 కేజీబీవీల్లో లక్షా 25 వేల మంది పేద విద్యార్థినులు చదువుకుంటున్నారని వారికి సేవలందిస్తున్న 1,657 మంది ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత లేకపోవడం శోచనీయమన్నారు. చాలీచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్నారని గత సమ్మె కాలం నాటి జీతాలను వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే రెగ్యులర్ టీచర్లతో సమానంగా ఏడాదికి 27 సీసీఎల్‌లు మంజూరు చేసి ఉపాధ్యాయులను నైట్ డ్యూటీల నుంచి విముక్తి చేస్తూ ప్రత్యేకంగా నైట్ కేర్ టేకర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఎస్ఓలను ప్రిన్సిపాల్‌లుగా, పీజీసీఆర్టీలను జేఎల్‌లుగా, సీఆర్టీలను స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించి వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో మూడు దశల పోరాటంలో భాగంగా ఈనెల 16న జిల్లా కేంద్రాల్లో ధర్నా, 20న వేలాది మందితో అసెంబ్లీ ముట్టడి నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా నాయకులు కొరివి రవి, శ్రీనివాస్, శైలజ, లక్షి ్మ, చంద్రకళ, కవిత రెడ్డి తదితరులున్నారు.



నల్ల బ్యాడ్జీలతో నిరసన వెలుపుతున్న ఇబ్రహీంపట్నం కెజిబివి ఉపాధ్యాయులు

## కెజిబివి పాఠశాల ఉపాధ్యాయుల నిరసన

**మోమిన్‌పేట్, మార్చి 9, ప్రభాతవార్త:** మోమిన్‌పేట్ మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాల ఉపాధ్యాయుల నిరసనకు మండల టిఎస్‌యుటిఎఫ్ యూనియన్ మద్దతు ప్రకటించింది. సోమవారం పాఠశాల ఆవరణలో యూ నియన్ నాయకులు మాట్లా డుతు మోమిన్‌పేట్ కెజిబివి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రభు త్వం పనికి తగిన వేతనం చెల్లించి, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, ఈఎస్ఐ, పీఎఫ్, ఆరోగ్యభీమ, అవసరమైన సౌకర్యాలైన మెటర్నటి సెలవులతో పాటు తగిన రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వంపై యూనియన్ పరంగా వారికి తగిన న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల టిఎస్‌యుటిఎఫ్ యూనియన్ మండల అధ్యక్షులు సమ్మయ్య, జిల్లా కార్యదర్శి అశోక్, మండల ప్రధాన కార్యదర్శి పరమేష్, కోశాది. కారి క్రిష్ణయ్య, కార్యదర్శి రాములు, జిల్లాకార్యదర్శి అరవింద్, కార్యదర్శులు సర్దార్ నాయక్, రమేష్ చౌ హాన్, కెజిబివి పాఠశాల ప్రిన్సి పాల్ ప్రభావతి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల నిరసనలో నల్లబ్యాడ్జీలతో మద్దతు తెలుపుతున్న టిఎస్‌యుటీఎఫ్ నాయకులు.

# భద్రాచల శ్రీసీతారామచంద్రుల తలంబ్రాల బుకింగ్ కోసం పోస్టర్ ఆవిష్కరణ

**..హకీంపేట్ ఆర్టీసి డిపో సరితాదేవి**

**..ఇంటికి తలంబ్రాలు చేర్చే కార్యక్రమంను చేపట్టిన ఆర్టీసి**

**శామీర్‌పేట, మార్చి 9, ప్రభాతవార్త:** భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ తలంబ్రాలు ఇంటికి చేర్చటానికి బుకింగ్ కోసం పోస్టర్‌ను హకీంపేట్ ఆర్టీసి డిపో మేనేజర్ సరితాదేవి ఆవిష్కరించారు. సోమవారం శామీర్‌పేట మండలంలోని హకీంపేట్ ఆర్టీసి డిపోలో డిఎం సరితాదేవి తలంబ్రాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ నెలలో శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామి వారి కల్యాణోత్సవం ఉన్నందున కల్యాణ తలంబ్రాలు కల్యాణం తరువాత భక్తులకు చేర్చటానికి ఆర్టీసి బుకింగ్ సౌకర్యం కల్పించింది. దీనికి సంబంధించి పోస్టర్‌ను డిఎం ఆవిష్కరించారు. తలంబ్రాలు బుకింగ్ చేసుకున్న వారికి భక్తులకు ఇంటికి చేర్చనున్నారు. ఈ కార్యక్రమంలో డిపో ఎంఎఫ్ రాంమోహన్, విజిలెన్స్ హెడ్ కాన్సిస్టేబుల్ సుదర్శన్, వెంకటేశ ఏడిసి, టి1-2శంకర్, సూపర్‌వైజర్, సిబ్బంది, రీజనల్ మార్కెటింగ్ ఎక్జిక్యూటీవ్స్ బాల్‌రాజ్, అనిల్, రాజగోపాల్, డిపో మార్కెటింగ్ జెఎస్ రెడ్డి, గోపు శ్రీనివాస్, రమేశ్ నాయక్, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



హకీంపేట్ ఆర్టీసి డిపోలో భద్రాచల శ్రీసీతారామచంద్రుల తలంబ్రాల బుకింగ్ కోసం పోస్టర్‌ను ఆవిష్కరించిన హకీంపేట్ ఆర్టీసి డిపో మేనేజర్ సరితాదేవి,పాల్గొన్న తదితరుల దృశ్యం

# కాళేశ్వరం కెనాల్ కోసం తీసుకున్న భూములను పిఓపి నుంచి మినహాయించాలి

**..మిగులు భూములను రిలీజ్ చేయాలి**

**..మూడుచింతలపల్లి మండల తహసీల్దార్‌కు వినతిపత్రం**

**..మున్సిపల్ కౌన్సిలర్ ఇర్రి స్వప్నరవీందర్‌రెడ్డి**

**శామీర్‌పేట, మార్చి 9, ప్రభాతవార్త**

కాళేశ్వరం కెనాల్ కోసం సంపన్‌బోల్, జగ్గంగూడ గ్రామాల్లో కొన్ని భూములను తీసుకోవటం జరిగిందని వాటిని పిఓపి నుంచి మినహించాలని మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ ఇద్రీస్‌కు కౌన్సిలర్ ఇర్రి స్వప్నరవీందర్‌రెడ్డి వినతిపత్రాన్ని అందజేశారు. సోమవారం మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంకు వెళ్లి కాళేశ్వరం కెనాల్ కోసం కొన్ని భూములను తీసుకోవటం జరిగిందని, అయితే ఆయా సర్వేనెంబర్లు అన్ని కూడ పిఓపిలో ఉండి రైతులు ఇబ్బందులు పడుతున్నందున ఆయా సర్వేనెంబర్లను పిఓపి నుంచి రిలీజ్ చేయాలని కోరారు. అయితే కొన్ని సర్వేనెంబర్లు పిఓపిలో ఉండి భూముల క్రయ విక్రయాలు చేసుకోవాలన్నా ఇబ్బందులు ఎదురవుతున్నట్లు వెంటనే రైతుల పరిస్థితిని సమస్యలను, ఆర్థిక ఇబ్బందులను తొలగించటానికి వెంటనే ఆ భూములను పిఓపి నుంచి మినహించాలని, ఆ భూములను రిలీజ్ చేయాలని వారు వినతిపత్రం అందజేసి తహసీల్దార్‌ను కోరారు. దీనిలో ఆమెతో పాటు జెనిగల శ్రీను, విష్ణువర్దన్‌రెడ్డి, బిక్షపతి, పలువురు రైతులు పాల్గొన్నారు.



మూడుచింతలపల్లి మండలంలోని సంపన్‌బోల్,జగ్గంగూడ గ్రామాల్లో కాళేశ్వరం కెనాల్ కోసం భూములను తీసుకున్నందున వాటిని పిఓపి మినహించాలని మండల తహసీల్దార్ ఇద్రీస్‌కు వినతిపత్రం అందజేసిన కౌన్సిలర్ ఇర్రి స్వప్నరవీందర్‌రెడ్డి,రైతుల దృశ్యం

# డ్రోన్ల వినియోగంపై రైతులకు క్షేత్ర ప్రదర్శన

**మాడ్గుల, మార్చి9, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మాడ్గుల రైతు వేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు డ్రోన్ల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమనగల్ సహాయ వ్యవసాయ సంచాలకులు శోభారాణి రైతులకు డ్రోన్లద్వారా వ్యవసాయంలో ఆధునిక పద్ధతులను ఉపయోగించే విధానాన్ని వివరించారు. డ్రోన్ల సహాయంతో నానో యూరియా, వేప నూనెతోపాటు వివిధ క్రిమిసంహారక మందులను తక్కువ సమయంలో విస్తృత స్థాయిలో పిచికారీ చేయడం ఎలా సాధ్యమవుతుందో రైతులకు క్షేత్ర స్థాయిలో ప్రదర్శన ఇచ్చారు. డ్రోన్ల వినియోగం వల్ల సమయం, శ్రమతగ్గి పంటలకు సమర్థవంతమైన సంరక్షణ లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ ద్వారా రైతు సంఘాలు, మహిళా సంఘాలకు డ్రోన్లు 40 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మండల వ్యవసాయ అధికారి అరుణ కుమారి, ఇర్విన్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ గాదెమోని దళపతిగౌడ్, వార్డు సభ్యులు పల్లెటి రాములు, బావండ్లపల్లి నరేష్, రాజమోని అర్పిత, దామర్ల మోనిక, గోరెటి అరుణమ్మ, ఎరుకలి సత్యవతి, ఆర్కంటి కిరణ్, జడ్డు దివ్య, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక, వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.



డ్రోన్ ఉపయోగాలను రైతులకు వివరిస్తున్న శాస్త్రవేతలు

# వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ

**దౌల్తాబాద్, మార్చి 9, ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రజల తాగు నీటి కష్టాలను శాశ్వతంగా తీర్చేం దుకు పెరుగుతున్న జనాభాకు అను గుణంగా ,మండల కేంద్రంలో సుమారు 40 లక్షల రూపా యలతో లక్ష లీటర్ల సామర్థ్యం కలిగిన భారీ ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు సోమవారంరోజు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోడి వెంకట్‌రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు ,అధికారులు కలిసి ఘనంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సంధర్భంగా బోడి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. నిర్మాణ పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా, నాణ్యతా ప్రమా ణాలను పాటిస్తూ నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టరుకు సూచించారు. ఈ ట్యాంక్ అందుబాటులోకి వస్తే మండల కేంద్రంలో పూర్తిస్థాయిలో రక్షిత తాగునీరు అందుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు జంగం వీరన్న, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ,నాయకలు ,అధికారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న నాయకులు బోడి వెంకట్ రెడ్డి,తదితరులు



అవార్డు అందుకుంటున్న దాస ఈశ్వరమ్మ

# ఈశ్వరమ్మకు మహిళా కీర్తిరత్న పురస్కారం

**ఆమనగల్లు, మార్చి9, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణానికి చెందిన దాస ఈశ్వరమ్మకు ప్రతిష్టాత్మకమైన జాతీయ మహిళా కీర్తిరత్న పురస్కారం వరించింది. అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతిక సేవా సంస్థ శ్రీకళా వేదిక సవ్య సాచి గ్రూప్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఈ అవార్డు ప్రధానం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని విజయవాడ వేదికగా సంస్థ సీఈఓ కత్తిమండ ప్రతాప్, శ్రీశ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు డి. ఈశ్వరిభూషణం, అంతర్జాతీయ మహిళా శిల్పి దేవికారాణి ఉడైయార్‌ఈశ్వరమ్మ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు హారిక చేతుల మీదుగా ఈశ్వరమ్మ ఈ అవార్డును అందుకున్నారు. సాహితీ కళారంగంలో ఆమె అందించిన సేవలు, ప్రతిభకు గుర్తింపుగా జాతీయ మహిళా కీర్తిరత్న అవార్డు లభించింది. కాగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండల కేంద్రానికి చెందిన దాస ఈశ్వరమ్మ ప్రభుత్వ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నారు. రచన సాహితీ కళారంగం పట్ల మక్కువ పెంచుకున్న ఆమె కవితలను తనదైన శైలిలో రచించి ఆకట్టుకుంటున్నారు. ఇప్పటికే ఈమెకు రాష్ట్రస్థాయిలో అనేక అవార్డులు అందుకున్నారు. జాతీయ మహిళా కీర్తిరద్న పురస్కారం అందుకోవడంతో భర్త దాస లక్ష్మీనారాయణ, పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# మహిళలు ఎప్పుడూ మహారాణులే

**ఆమనగల్లు, మార్చి9, ప్రభాతవార్త:** మహిళల పట్ల చిన్నచూపు చూడకుండా వెన్నంటి ప్రోత్సహిస్తే పురుషులతో సమానంగా రాణించగలమని ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ నేనావత్ పత్యానాయక్, వైస్ చైర్మన్ తల్లోజు గీత ఆచారి అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా మహిళలు ఎప్పుడూ మహరాణులుగానే జీవిస్తారని వారు ఉద్ఘాటించారు. ఆమనగల్లు మున్సిపాలిటీశాఖ ఆధ్వర్యంలో కార్యాలయం ఆవరణలో సోమవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. కమిషనర్ శంకర్‌నాయక్ అధ్యక్షతన జరిగిన వేడుకలకు పత్యానాయక్, తల్లోజు గీత ఆచారి ముఖ్య అతిథిలుగా హాజరైనారు. ఈమేరకు పారిశుద్ధ్య మహిళ కార్మికులతో కలిసి ప్రత్యేక కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతలో మహిళా కార్మికులు, అందిస్తున్న సేవలను కొనియాడారు. జగత్‌కు మూలం స్త్రీ అని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎర్రవోలు మహేశ్, నాగిళ్ల జగన్, మెప్మా ప్రతినిధులు లక్ష్మీనాయక్, స్వాతి, పద్మ, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**-మహిళ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**దౌల్తాబాద్,మార్చి 9,ప్రభాతవార్త:**

దౌల్తాబాద్ మండలం గోకఫస్లావాద్ గ్రామంలోని ఫైనియర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా సాధికారతపై ప్రత్యేక చర్చా కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తున్న మహిళా ఉపాధ్యాయులను యాజమాన్యం, స్థానిక గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. విద్యార్థులను క్రమశిక్షణతో కూడిన విద్యావంతులుగా మార్చడంలో మహిళా ఉపాధ్యాయుల ఓర్పు, అంకితభావం ఎనలేనివని, పాఠశాల యాజమాన్యం, గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ వీరేశం మాట్లాడుతూ.. నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ముఖ్యంగా విద్యా రంగంలో మహిళల కృషి వెలకట్టలేనిదని అన్నారు. బాలికలకు సరైన ప్రోత్సాహం అందిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఈ గౌరవం తమ బాధ్యతను మరింత పెంచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సుధాకర్, సర్పంచ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డిశ్రీను, ఉపసర్పంచ్ చంద్రప్ప, మాజీ సర్పంచ్ కొండ. గోపాల్, మాజీ సర్పంచ్ షకీల్, మహిళా ఉపాధ్యాయులు శ్వేత, గోవిందమ్మ ,సౌమ్య ,నసీమ ,మంజుల, ఫేలీన ఫాఫీ, సానీయ, కవిత, స్వాతి, దివ్య, అరుణ, అనిత, మహేశ్వరీ, తదితరులు పాల్గొన్నారు.





మహిళలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



మహిళలను సన్మానిస్తున్న సర్పంచ్ మహబూబీ

## మహిళలు ధైర్యంగా ఉండాలి

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 9, (ప్రభాతవార్త):** సమాజంలో ప్రతి ఒక్క మహిళ ధైర్యంగా ఉండి ముందుకు సాగాలని ఇంద్రానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మారోజు ప్రకాష్ అన్నారు. సోమవారం పాఠశాలలో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురష్కరించుకుని మహిళ ఉపాధ్యాయులను. గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులను వాలువాలతో సన్మాణంచారు. సమాజంలో మహిళలకు ఉన్నత స్థానాన్ని కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహబూబ్ బీ, మంజుల, వార్డు సభ్యులు రాజియా, గౌసియా ,తేజేశ్విని, ఉపాధ్యాయులు వాకులాదేవి, ఉషాశ్రీలను ,షరీఫా బేగం తదితరులు పాల్గొన్నారు.

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 9, (ప్రభాతవార్త):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ సర్పంచ్ మహబూబీ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఉపధ్యాయులను శాలువాలతో సన్మానించారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రథమికోన్నత పాఠశాల మహిళ ఉపధ్యాయులను, అంగన్‌వాడి కార్యకర్తలు, గ్రామ పంచాయితీ వర్కర్లు, పాఠశాలలో వంట చేసే వర్కర్లలను ఆమె సన్మాణించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేఖర్ , అక్రమ్ వార్డ్ నెంబర్‌లు చెన్నయ్య, ప్రవీణ్, రజియాబి, గౌసియా బి, తేజస్విని, రాములు, జబ్బుంగ్, యాదయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ప్రతి రంగంలో రాణించాలి..

**దుద్యాల్, మార్చి 9, ప్రభాత వార్త:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల ప్రెసిడెంట్ రవి నాయక్ మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. దుద్యాల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ లను, హకీంపేట్ పిహెచ్సి వైద్యురాలు డాక్టర్ వందన రాజన్ ను సన్మానించారు. సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, కుటుంబం నుంచి దేశాభివృద్ధి వరకు వారు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. నేటి కాలంలో మహిళలు ప్రతి రంగంలోనూ తమ ప్రతిభను చాటుకుంటూ ముందంజలో ఉండటం గర్వకారణమన్నారు. మహిళలకు సమాన హక్కులు, అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని జీవితంలో మరింత ముందుకు సాగాలని, మహిళలు ధైర్యంగా అడుగులు వేస్తేనే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు.

## మూడుచింతలపల్లి మున్సిపల్ ఆఫీస్‌లో

**..మహిళా ప్రజాప్రతినిధులను, మహిళా సిబ్బందిని సన్మానించిన..చైర్మన్ జామ్ రవి**

**శామీర్‌పేట, మార్చి 9, ప్రభాతవార్త**

మూడుచింతలపల్లి మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం మూడుచింతలపల్లి మున్సిపల్ కార్యాలయంలో మహిళా కౌన్సిలర్లను, మహిళా అధికారులు, సిబ్బందిని మున్సిపల్ చైర్మన్ జామ్ రవి సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ జామ్ రవి మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమన్నారు. కుటుంబం నుంచి సమాజం వరకు ప్రతి రంగంలో మహిళలు కీలక పాత్రను పోషిస్తున్నారని అన్నారు. మహిళలను ఉత్సాహపర్చటానికి గౌరవిస్తూ వారిని సన్మానించటం జరిగిందన్నారు. స్థానిక కౌన్సిలర్ ఆర్. నీరజ్‌గౌడ్ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ పవన్‌కుమార్, కౌన్సిలర్లు ఆర్. నీరజ్‌గౌడ్ డి.లత, పి.శ్రీలత, జి.లత, ఎం.మౌనిక, చిన్నలచ్చ సరిత, కొంపల్లి మాదవి, జంగారెడ్డి, విష్ణువర్దన్‌రెడ్డి, అంగన్‌వాడి టీచర్లు, మేనేజర్ ఉష, ఆర్వో హర్షద్, ఆర్ఐ రాజేశ్వర్‌రెడ్డి, గౌతమి, శానిటేషన్ అధికారి మోహన్‌సింగ్, డిఈ స్ఫూర్తి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయులు, సిబ్బందికి సన్మానం

**చేవెళ్ల, మార్చి 9, ప్రభాతవార్త :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చేవెళ్ల మండలంలోని అంతారం గ్రామ జడ్పీహెచ్ఎస్‌లో మహిళా ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పంచాయతీ మహిళా సిబ్బందిని సర్పంచ్ జుట్టు రామ స్వామి, ఉప సర్పంచ్ కావలి వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా మహిళల సేవలను ప్రశంసిస్తూ శాలువాలు కప్పి పూలతో గౌరవించారు. కార్యక్రమంలో జీహెచ్ఎం రామారావు, పంచాయతీ కార్యదర్శి నామ శ్రీకాంత్, వార్డు సభ్యులు ప్రవీణ్ గౌడ్, జుట్టు సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**మహిళా ఉపాధ్యాయులకు సన్మానం**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని చేవెళ్ల మండల కేంద్రంలో ఎస్‌జీటీ యూనియన్ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్‌జీటీ చేవెళ్ల మండల అధ్యక్షురాలు అనసూయ మాట్లాడుతూ మహిళా సాధికారత, హక్కులు మరియు బాధ్యతలపై అవగాహన పెరగాలని పేర్కొన్నారు. సమాజంలో మహిళలు కృషి, పట్టుదలతో వివిధ రంగాల్లో ముందంజలో నిలవాలని ఆకాంక్షి ంచారు. ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ్మ మాట్లాడుతూ కుటుంబంతో పాటు దేశ భవిష్యత్తు నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎస్‌జీటీ యూనియన్ అధ్యక్షుడు బి. గణేష్, ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్, మొయినాబాద్ మండల అధ్యక్షుడు లాలయ్య, సీనియర్ మహిళా ఉపాధ్యాయులు శశికళ, కమల, విక్టోరియా తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ప్రెసిడెంట్‌లను అందజేస్తున్న కౌన్సిలర్లు

# లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాల పంపిణీ

**షాద్‌నగర్, మార్చి 9, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చే ఏర్పాట్లు చేస్తామని మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం అన్నారు. మున్సిపాలిటీలోని 1, 3, 4, 8, 11, 19, 20, 21, 22, 26 వార్డుల్లో ఉన్న లబ్ధిదారులకు సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మంజూరైన ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు హాజరయ్యారు. అదేవిధంగా స్థానిక అధికార పార్టీ నాయకులు తదితర నాయకులు హాజరై వార్డులకు సంబంధించి లబ్ధిదారులకు స్వయంగా ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదల కోసమే ప్రభుత్వం ఈ ఇళ్లను మంజూరు చేసిందని, అర్హులైన వారికి మాత్రమే అందజేయడం జరిగిందని వెల్లడించారు. 99 రోజుల ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని కూడా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో విజయవంతంగా పూర్తి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఇళ్లను మంజూరు చేయకుండా అలసత్వం వహించిందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మరిన్ని నిధులు కేటాయించి ఇళ్ళ మరమ్మతులు చేపట్టి ప్రస్తుతం పేద ప్రజలకు దశలవారీగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పట్టాలను అందజేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో పేదలకు సొంత ఇంటి కల నెరవేరిందని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ ముదిరాజు, బాబర్ అలీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.




## క్రీడా పోటీల పోస్టర్ ఆవిష్కరణ

**షాద్‌నగర్, మార్చి 9, ప్రభాతవార్త :** పాలమూరు పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ నేతృత్వంలో నిర్వహించనున్న ప్రధాన్ మంత్రి సంసద్ ఖేలో క్రీడా పోటీల పోస్టర్ ఆవిష్కరణతో పాటు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం షాద్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ వంశీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## మేడ్చల్‌కు మంచినీళ్లేవి?

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యేగా ఏం చేయలేని మీరు కనీసం ఈ సమస్యకు గల కారణమైనా తెలియజేస్తే ఆ సమస్యను కాంగ్రెస్ పార్టీ తరపున అధికారులు, మంత్రుల దృష్టికి తీసుకెళతామని అన్నారు. ఏమి తెలియనట్టుగా నటిస్తూ కాంగ్రెస్ పార్టీ మీద బుదద చల్లితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమస్య పరిష్కారానికి వంతు ప్రయత్నం చేస్తున్నామని, జీహెచ్‌ఎంపీ అధికారులు తక్షణమే స్పందిచి ప్రస్తుతం బోర్లైనా వేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిల్లర రమేష్, మాజీ మండల్ అధ్యక్షుడు రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ బాల మల్లేష్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగురాజు, మాజీ కౌన్సిలర్ చాపరాజు, నాయకులు వర్ధారెడ్డి, మధుకర్ యాదవ్, రఘు గౌడ్, చంద్రయ్య, శ్రీకాంత్, రామస్వామి, గణేష్ పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు శిక్షణా తరగతులు

**యాచారం, మార్చి 9, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీలకు 12 గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు శిక్షణ తరగతుల పూర్తి కాగా రెండో విడత 12 గ్రామపంచాయతీ ల వార్డు సభ్యులకు సోమవారం ప్రారంభించారు.






